


# మనం

చిత్తూరు । తిరుపతి

శనివారం 09 - మే - 2026

4 పేజీలు





## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఉన్నత స్థాయి సమావేశం

### తిరుపతి వంటి ఆధ్యాత్మిక నగరాల పై ప్రత్యేక సమీక్ష

### మెప్మా కి .15.69 కోట్లు మంజూరు





తిరుపతి, మే 8,మనం న్యూస్:పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ అధ్యయన పర్యటనలో భాగంగా నేడు తిరుపతిలో ని తాజ్ హోటల్ నందు ఉన్నత స్థాయి సమావేశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించబడింది. హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ స్థాయి సంఘం అధ్యయన పర్యటనలో భాగంగా నేడు తిరుపతిలో కీలక సమావేశాలు మరియు అనౌపచారిక చర్చలు నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖకు చెందిన పథకాల అమలు మరియు పురోగతిపై సమీక్ష చేపట్టనున్నారు. ముఖ్యంగా అమృత్,అమృత్ 2.0, స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, పిఎం స్వనిధి,అర్బన్ ఛాలెంజ్ ఫండ్, పిఎం ఈ - బస్ సేవ, కార్యక్రమాలపై చర్చలు జరగనున్నాయి. అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్స్ పనితీరు, నిర్వహణ అంశాలను సమీక్షించనున్నారు. సి పీ డబ్ల్యు డి, ఎన్ పి సి సి, హెచ్ యు డి సి వో, సంస్థల పనితీరు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిలో వాటి పాత్రపై చర్చించనున్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మరియు ఇతర పట్టణ స్థానిక సంస్థల మానవ వనరుల సామర్థ్యం, ఆదాయ వనరుల సమీకరణ, బడ్జెట్ నిర్వహణ అంశాలపై ప్రత్యేక సమీక్ష జరగనుంది. తిరుపతి వంటి వారసత్వ మరియు ఆధ్యాత్మిక నగరాల స్థిరమైన పట్టణాభివృద్ధి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్లమ్ పునర్వ్యవస్థీకరణ, పునరావాస కార్యక్రమాల అమలు తదితర అంశాలపై కూడా చర్చలు నిర్వహించనున్నారు. ఈ అధ్యయన పర్యటన ద్వారా తిరుపతి నగరాభివృద్ధి, పట్టణ పరిపాలన బలోపేతం, మౌలిక వసతుల విస్తరణకు దోహదపడే కీలక సూచనలు వెలువడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అనంతరం మెప్మా వారి ఆధ్వర్యంలో 3,752 మంది వీధి వ్యాపారుల లబ్ధిదారులకు మొదటి, రెండో, మూడో విడతల కింద రూ.15.69 కోట్లు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కేంద్ర హౌసింగ్ మరియు అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం, లోక్ సభ చైర్మన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, లోక్ సభ మెంబర్లు, ఎస్. సురేష్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం ఏ అండ్ యు డి, కరుణ ఎండి మెప్మా, బి అనిల్ కుమార్ రెడ్డి ఐఏఎస్ ఎండి స్వచ్ఛ్ ఆంధ్ర, ఎండి ఏపీ టిడ్కో, ప్రభాకర్ ఈ ఎన్ సి పబ్లిక్ హెల్త్,తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు మున్సిపల్ కమిషనర్ శారద, టిటిడి ఈవో రవిచంద్ర, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మే 10, 11 తేదీలలో టిటిడి ఇంజినీరింగ్ పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు

: **మనం న్యూస్:** టిటిడి ఇంజినీరింగ్ విభాగంలో వివిధ ఇంజినీరింగ్ పోస్టుల భర్తీకి సంబంధించి 2026 మే 10, 11 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 93 పరీక్షా కేంద్రాలలో ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (జడీ) పరీక్షలు జరుగనున్నాయి. సంబంధిత పోస్ట్ లకు సంబంధించి కేటాయించిన కేంద్రాల్లో పరీక్షలు జరుగనున్నాయి. ఏఈఈ (సివిల్) - 93 కేంద్రాలు, ఏఈఈ (ఎలక్ట్రికల్)- 16 కేంద్రాలు, ఏఈ (సివిల్)- 42 కేంద్రాలు, ఏటీవో (సివిల్) - 42 కేంద్రాల్లో పరీక్షలు జరుగనున్నాయి.

**పోస్టుల భర్తీకి క్రింది షెడ్యూల్ ప్రకారం పరీక్షలు జరుగుతాయి.**

**పరీక్షల షెడ్యూల్**

AEE (సివిల్) 10.05.2026 ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు AEE (ఎలక్ట్రికల్) 10.05.2026 మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు AE (సివిల్) 11.05.2026 ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ATO (సివిల్) 11.05.2026 మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు కనీసం రెండు గంటల ముందుగానే చేరుకోవాలని టిటిడి సూచించింది. నిర్దేశిత సమయానికి అనంతరం వచ్చిన అభ్యర్థులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతించరు. అలాగే పరీక్షా కేంద్రాలలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, రిస్ట్ వాచ్‌లు తదితర వస్తువులను అనుమతించరు. హాల్ టికెట్‌లో పేర్కొన్న నిబంధనలు, సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది......

**తిరుమలలో భక్తులకు విస్తృత వసతి సౌకర్యాలు**

తిరుమల, మే 08,మనం న్యూస్: కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతిరోజూ ప్రపంచ నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తిరుమలకు విచ్చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం విస్తృత స్థాయిలో వసతి, విశ్రాంతి, లాకర్, స్నాన, అన్నప్రసాదం తదితర సదుపాయాలను కల్పిస్తోంది. భక్తులు దర్శనానికి ముందు స్నానమాచరించి పవిత్రంగా స్వామివారి దర్శనానికి వెళ్లడం ఆనవాయితీ కావడంతో, భక్తుల ఆచారాలు మరియు మనోభావాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల, తిరుపతిలో అనేక వసతి గదులు మరియు యాత్రికుల వసతి సముదాయాలను టీటీడీ నిర్మించింది.

## తిరుమలలో భక్తులకు విస్తృత వసతి సౌకర్యాలు





**తిరుమల, మే 08,మనం న్యూస్:**కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతిరోజూ ప్రపంచ నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తిరుమలకు విచ్చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం విస్తృత స్థాయిలో వసతి, విశ్రాంతి, లాకర్, స్నాన, అన్నప్రసాదం తదితర సదుపాయాలను కల్పిస్తోంది.భక్తులు దర్శనానికి ముందు స్నానమాచరించి పవిత్రంగా స్వామివారి దర్శనానికి వెళ్లడం ఆనవాయితీ కావడంతో, భక్తుల ఆచారాలు మరియు మనోభావాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల, తిరుపతిలో అనేక వసతి గదులు మరియు యాత్రికుల వసతి సముదాయాలను టీటీడీ నిర్మించింది.

**గదుల కేటాయింపు విధానం**

తిరుమలలో వసతి గదులు పొందదలచిన భక్తులు సీఆర్వో జనరల్ కౌంటరులో ఆధార్ కార్డు, ఫోన్ నంబరు తదితర వివరాలను నమోదు చేసుకోవాలి. అనంతరం కేటాయించబడిన గది నంబరు, ఆ ప్రాంత వివరాలు ఎస్ఎంఎస్ ద్వారా భక్తులకు పంపబడతాయి.భక్తులు సంబంధిత ఉప విచారణ కార్యాలయంలో యూపీఐ/కార్డు ద్వారా చెల్లింపు చేసి గదిని పొందవచ్చు.తిరుమలలో స్థలాభావం కారణంగా 7800 వసతి గదులు మాత్రమే అందుబాటులో ఉన్నందున, కుటుంబాలతో వచ్చిన భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. ఒంటరి మరియు అవివాహిత స్త్రీ, పురుష జంటలకు గదుల కేటాయించబడవు.వసతి గదులు లభించని భక్తుల కోసం టీటీడీ తిరుమలలో ఐదు యాత్రికుల వసతి సముదాయాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలలో భక్తులు ఆధార్ కార్డు, ఫోన్ నంబరు నమోదు చేసి ఉచిత లాకర్లు మరియు ఇతర సౌకర్యాలను పొందవచ్చు.

పీఏసీ-1

సీఆర్వో సమీపంలోని గోవర్ధన్ సత్రం ఎదురుగా ఉన్న ఈ సముదాయంలో 4 హాళ్లు, 1256 లాకర్లు ఉన్నాయి. ప్రస్తుతం పునరుద్ధరణ పనుల కారణంగా 870 లాకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అన్నప్రసాదం సౌకర్యం కలదు.

పీఏసీ-2 (మాధవ నిలయం)

బాలాజీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ఈ సముదాయంలో 12 హాళ్లు, 3300 లాకర్లు ఉన్నాయి. అన్నప్రసాదం, తలనీలాలు సమర్పించే సదుపాయం, ప్రథమ చికిత్స కేంద్రం, విశ్రాంతి సదుపాయాలు కల్పించబడ్డాయి.

పీఏసీ-3

జీఎన్సీ టోల్ గేట్ నుండి రాంభగీచా బస్ స్టాండుకు వెళ్లే ఔటర్ రింగ్ రోడ్డులో ఉన్న ఈ భవనంలో 9 హాళ్లు, 1420 లాకర్లు ఉన్నాయి. తలనీలాలు సమర్పించే సదుపాయం మరియు విశ్రాంతి సౌకర్యం కలదు.

(పద్మనాభ నిలయం)

బాలాజీ బస్ స్టాండ్ లోపల ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో 3 హాళ్లు, 960 లాకర్లు ఉన్నాయి. ఇక్కడ విశ్రాంతి, లాకర్, స్నాన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.

**పీఏసీ-5 (వేంకటాద్రి నిలయం)**

భక్తుల సౌకర్యార్థం నిర్మించిన ఈ ఆధునిక సముదాయాన్ని 2025 సెప్టెంబర్ 25న భారత ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. సి ఆర్ ఓ వెనుక భాగంలో ఉన్న ఈ భవనంలో 16 హాళ్లు, 2400 లాకర్లు ఉన్నాయి. అన్నప్రసాదం, తలనీలాలు సమర్పణ, ప్రథమ చికిత్స, విశ్రాంతి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.

**భక్తులకు అందుబాటులో 9336 ఉచిత లాకర్లు**

తిరుమలలోని ఈ ఐదు యాత్రికుల వసతి సముదాయాలన్నింటిలో కలిపి మొత్తం 9336 లాకర్లు భక్తులకు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. భక్తులు తమ విలువైన వస్తువులను భద్రపరచుకోవడానికి వీటిని వినియోగించుకోవచ్చు.ఈ కేంద్రాలలో ఉచిత వేడి నీటి స్నాన గదులు, మరుగుదొడ్లు, చాపలు, రగ్గులు, అన్నప్రసాదం, తలనీలాలు సమర్పించే సదుపాయం, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం భక్తులు లాకర్లు ఖాళీ చేసి, తీసుకున్న చాపలు, రగ్గులు తిరిగి అప్పగించాల్సి ఉంటుంది.భక్తులు ఈ యాత్రికుల వసతి సముదాయాలను వినియోగించుకుని స్వామివారి దర్శనాన్ని సుఖసంతోషాలతో పూర్తి చేసుకోవాలని, దర్శనం అనంతరం గదులు మరియు లాకర్లు వెంటనే ఖాళీ చేసి ఇతర భక్తులకు కూడా అవకాశం కల్పించాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది...

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**తిరుపతి,మే 08,మనం న్యూస్:** పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ సభ్యులు ఈరోజు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. తిరుపతి నగరాభివృద్ధి సంస్థ చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి కమిటీ సభ్యులకు సాదర స్వాగతం పలికి, వారితో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. పార్లమెంటరీ కమిటీ సభ్యులు మరియు తుడా చైర్మన్ ఉదయం నైవేద్య విరామ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు, దర్శన అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వారితో తిరుపతి మరియు పరిసర ప్రాంతాలలో జరుగుతున్న స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు,హౌసింగ్ స్కీమ్‌లు మరియు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కమిటీ సభ్యులకు తుడా చైర్మన్ వివరించారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడంలో తుడా చేపడుతున్న అభివృద్ధి పనులను, హౌసింగ్ మరియు అర్బన్ ప్లానింగ్ లో అనుసరిస్తున్న విధానాలను పార్లమెంటరీ కమిటీ సభ్యులు అభినందించారు.

## మజ్జిగ పంపిణీ



**తిరుపతి, మనం న్యూస్:** శ్రీరామచంద్రమూర్తి సతీమణి సీతాదేవి జయంతి సందర్భంగా తిరుపతి క్షత్రియ వివాహ పరిచయ వేదిక నూతన కమిటీ ఆధ్వర్యంలో పుత్తూరు లోని సుభాషిని ఆసుపత్రి వద్ద శనివారం మధ్యాహ్నం స్థానికులకు కోనేటి రవిరాజు ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నూతన అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ రాజు, క్షత్రియ వివాహ పరిచయ వేదిక చీఫ్ కోఆర్డినేటర్ భాను ప్రసాద్ రాజు, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి గుండ్రాజు సుకుమార్ రాజు, వశిష్ట,ధనంజయ గోత్ర పెద్దలు నడింపల్లి యువరాజు, కోనేటి రవిరాజు, క్షత్రియ పెద్దలు చంద్రశేఖర్ రాజు, బాలసుబ్రహ్మణ్యంరాజు, వై ఎస్ రాజు, భాస్కర్ రాజు, నరసింహ రాజు, ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'అల్లూరి'కి ఘన నివాళి

### గజమాలతో సత్కరించిన క్షత్రియులు




**తిరుపతి, మే 8**: స్వతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా అఖిల భారత క్షత్రియ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనేటి రవిరాజు, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్నలిస్ట్ యూనియన్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి గుండ్రాజు సుకుమార్ రాజు, ఏబీకేఎంఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రాజు, సౌత్ సెంట్రల్ రైల్వే రిటైర్డ్ అధికారి నారాయణరెడ్డి, శంకర్ రాజు, సుబ్రహ్మణ్యం యాదవ్ తదితరులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి గజమాలను వేసి ఘనంగా సత్కరించి నివాళులర్పించారు. భారత స్వాతంత్రోద్యమంలో అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను, విప్లవ చైతన్య గీతికను కొనియాడారు. మన్యం వీరుడిగా బ్రిటిష్ వారి గుండెల్లో గడగడలాడించిన గొప్ప ఘనుడిగా ఖ్యాతి గడించిన అల్లూరి సీతారామరాజు త్యాగనిరతిని కొనియాడుతూ జోహార్ అల్లూరి సీతారామరాజు అంటూ నినాదాలు చేశారు. పుత్తూరులోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి గజజమాలను వేసిన కార్యక్రమంలో పూనేటి రవి రాజు సుకుమార్ రాజు రామచంద్రరాజు శంకర్రాజు సుబ్రహ్మణ్యం యాదవ్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోవింద నామస్మరణతో మార్మోగిన వరదరాజుల స్వామి దేవాలయం:!

### శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం పై కలశస్థాపన:!

### కలశాన్నిప్రతిష్టించిన పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి దంపతులు:!





**పూతలపట్టు మే 8 మనం న్యూస్** : గోవింద నామస్మరణతో పూతలపట్టులో ఉన్న శ్రీ వరదరాజలస్వామి దేవాలయంలో మార్మోగిపోయింది కుంభాభిషేకంలో భాగంగా శుక్రవారం శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం పై కలశస్థాపన పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి సతీమణి హరిత రెడ్డి దంపతులు కలశాన్ని ప్రతిష్టించారు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వరదరాజ స్వామి దేవాలయంలో కుంభాభిషేకం లో భాగంగా గత మూడు రోజులుగా గోవింద నామ స్మరణలతో మార్మోగిపోతుంది పూతలపట్టులో నీదేవాలయంలో ఉన్న వేణుగోపాల స్వామి శ్రీ వీరాంజనేయ స్వామికి ప్రధానార్చకులు వాసుదేవాచారి బృందంసే హోమం నిర్వహించారు స్వామివార్లకు ప్రత్యేక అలంకరణ చేసి వేదమంత్రాలు పూజలు నిర్వహించారు శుక్రవారం ఉదయం వైసిపి రాష్ట్ర మేధావుల సంఘం ఐక్యవేదిక కార్యదర్శి పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి, ఆయన సతీమణి హరిత రెడ్డి, దంపతులచే 9:20 గంటల నుండి 10 20 నిమిషముల వరకు విమాన గోపురానికి వరదరాజుల స్వామికి, వీరాంజనేయ స్వామికి, వేణుగోపాల స్వామికి, కుంభాభిషేకం చేశారు అనంతరం శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం పై కలశస్థాపన ఏర్పాటు చేశారు ఉదయం 7 గంటలకు పూజా కార్యక్రమాలు భాగంగా గోపూజ, విశ్వక్ సేన పూజ, పుణ్య వాచన ,అగ్ని ప్రణమనం, ప్రధాన హోమము ,జపం, మహా పూర్ణాహుతి, చేశారు సాయంత్రం ఐదు గంటలకు కళ్యాణోత్సవం జరిగింది అనంతరం గ్రామంలో భాగంగా పూతలపట్టు వీధులలో స్వామివారిని ఊరేగించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మల్లికార్జున శెట్టి, మదన్ మెడికల్ గిరిబాబు శెట్టి, శేఖర్ నాదశెట్టి ,ముని రాజేంద్ర గుప్తా, బాబు మెడికల్ చిట్టిబాబు రెడ్డి , ఆనగల్లు మునిరత్నం,ఆనగల్లు వినాయక, ఆనగల్లు ఉదయ రాజ్, అమర్నాథ్, ప్రభాకర్, రమేష్ ,పాకాల సుందర్ రాజ్, రమణ, హరి, కో ఆప్షన్ నెంబర్ ఖాదరవల్లి, పురుషోత్తం, నాగరాజా, సుబ్రమణ్యం రెడ్డి, రాజేందర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, మహేంద్ర ,తదితరులు అధిక సంఖ్యలో మహిళా భక్తులు ప్రజలు పాల్గొని స్వామివారినీ దర్శించుకుని పూజలు చేసేతీర్థ ప్రసాదాలు అందుకున్నారు యధావిధిగా దేవాలయ కార్య నిర్వహలు ఉదయం మధ్యాహ్నం రాత్రి దేవాలయం తరఫున అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది

# క్షత్రియ వివాహ పరిచయ వేదిక అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ శ్రీధర్ రాజు డాక్టర్ రవి రాజు

- కోశాధికారిగా గోపిరాజు

- వెల్లడించిన చీఫ్ కోఆర్డినేటర్ భాను ప్రసాద్ రాజు

**తిరుపతి, మే 08, మనం న్యూస్:** తిరుపతి జిల్లా క్షత్రియ వివాహ పరిచయ వేదిక అధ్యక్ష కార్యదర్శులుగా పుత్తూరు కు చెందిన ప్రముఖ డాక్టర్లు శ్రీధర్ రాజు, డాక్టర్ రవి రాజులను నూతనంగా నియమించినట్లు క్షత్రియ వివాహ పరిచయ వేదిక చీఫ్ కోఆర్డినేటర్ భాను ప్రసాద్ రాజు వెల్లడించారు. శనివారం పుత్తూరులోని సుభాషిని ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్షత్రియ రాజులలో ఉన్న గోత్రాలకు సంబంధించి క్షత్రియ పెద్దలను నియమించి వారి ద్వారా వివాహ బంధాలను పెంపొందించి పెళ్లిళ్లు హిందూ సంస్కృతి సాంప్రదాయం ప్రకారం జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.క్షత్రియ వశిష్ట, ధనంజయ గోత్ర పెద్దలుగా యువరాజు, కోనేటిరవి రాజు లను నియమించారు.నూతనంగా పుత్తూరులో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి నియమ నిబంధనలతో బైలాను రూపొందించి పెద్దల సమక్షంలో వధూవరుల పరిచయ కార్యక్రమాన్ని నేరుగా ముఖాముఖి ద్వారా



చర్చించి వివాహాలు జరిగేలా సూచనలు సలహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కోశాధికారిగా జగదాభి గోపిరాజు ను నియమించినట్లు ప్రకటించారు. పూర్తి బాడీని నియమించి సొసైటీ యాక్ట్ మేరకు రిజిస్ట్రేషన్ జరిపి కార్యకలాపాలను త్వరలో ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో వీరితో పాటు డాక్టర్ శుభాషిణి, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఏపీయూడబ్ల్యూజేఎఫ్ సహాయ కార్యదర్శి, శ్రీ కామధేను గో సంరక్షణ సమితి ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు, క్షత్రియ పెద్దలు యువరాజు, అఖిల భారతీయ క్షత్రియ మహాసభ అధ్యక్ష కార్యదర్శులు కోనేటి రవిరాజు, చంద్రశేఖర్ రాజు, అఖిల భారత క్షత్రియ మహాసభ యూత్ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం రాజు,ఆర్గ నైసింగ్ కార్యదర్శి చంద్రబాబు,ఆనందరాజు, వై ఎస్ రాజు, భాస్కర్ రాజు,నరసింహ రాజు.ప్రభాకర్ రాజు తదితర క్షత్రియులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం మండలంలో రూ.1.20 కోట్లతో 48 జల సంరక్షణ పనులు

నీటి సంరక్షణ పనులతో మండలంలోని 3262 ఎకరాలకు సాగునీటి లబ్ధి

కొత్తవేపకుప్పంలో రూ.5.87 లక్షలతో బుగ్గలకోన కాలువ పూడికతీత పనులు కొనసాగింపు

జలధార జలహారతితో రైతులకు రెట్టింపు ప్రయోజనం.







తిరుపతి మే8 మనం న్యూస్: ఎండలతో ఎండిపోయిన నేలపై వర్షపు చినుకులు పడితే ఎలా జీవం మేల్కొంటుందోఁ ఇప్పుడు జల ధారజల హారతి పనులతో తిరుపతి జిల్లా గ్రామాల్లో అదే దృశ్యం కనిపిస్తోంది. పూడికతీతతో మళ్లీ ఊపిరి పీల్చుకుంటున్న కాలువలు, నిండుకుండలా మారే చెరువులు, పెరుగుతున్న భూగర్భ జలాలు రైతు జీవితాల్లో కొత్త ఆశల విత్తనాలు నాటుతున్నాయి. ప్రతి నీటి బొట్టును భవిష్యత్‌కు భద్రపరిచే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పనులు గ్రామీణ ప్రాంతాలకు సాగునీరు, ఉపాధి, ఆనందాన్ని ఒకేసారి అందిస్తున్నాయి.రామచంద్రాపురం మండలంలో జల ధార జల హారతి కార్యక్రమం క్రింద 1 కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 48 పనులకు పరిపాలనా ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో 39 ఫీడర్ కాలువల పునరుద్ధరణ, 4 చెక్ డ్యాం లలో పూడికతీత పనులు, 4 కందిత కందకాల నిర్మాణం ఒక నీటి కుంటలో పూడికతీత పనులు చేపట్టనున్నారు. ఈ పనుల ద్వారా మండలంలోని 3262 ఎకరాలకు లబ్ధి కలగనుంది. రామచంద్రాపురం మండలంలోని కొత్తవేపకుప్పం గ్రామ పంచాయితీలో 60 మంది ఉపాధి హామీ వేతన దారులతో 1400 మీటర్ల పొడవు, 5.0 మీటర్ల వెడల్పు గల బుగ్గల కోన కాలువ పూడికతీత పనులను రూ. 5,87,519/- అంచనా విలువతో చేపడుతున్నారు. అటవీ ప్రాంతంలో కురిసే వర్షపు నీరు ఈ కాలువద్వారా రాయలచెరువుకు వెళ్తుంది. ఈ కాలువ పనులు చేపట్టడం ద్వారా కొత్త వేపకుప్పం పంచాయితీతో పాటు నెత్తకుప్పం, పుల్లమనాయుడు కండ్రిగ ప్రాంతాలలోని రైతుల భూములకు సాగు నీరు అందనుంది. తద్వారా ఈ ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్న వేరుశనగ, మామిడి చెరుకు, వరి పంటలకు నీరు సమృద్ధిగా చేకూరుతుంది.

చెరువు పరిధిలో 400 ఎకరాలకు సాగునీరు, 18 బోర్లు, 8 బావుల్లో భూగర్భ జలాల పెరుగుదల

సుబ్రహ్మణ్యం రెడ్డి, కొత్తవేపకుప్పం ఉపాధి హామీ వేతనదారుడు మాట్లాడుతూ జల ధార- జల హారతి పథకం క్రింద తమ గ్రామంలో బుగ్గలకోన కాలువ పనులను చేస్తున్నామన్నారు. విద్యాసాగర్ భూమి నుండి పురుషోత్తం భూమి వరకు ఈ కాలువ పని కొనసాగి రాయలచెరువులోకి ఈ నీరు చేరుతుందన్నారు. ఈ చెరువు క్రింద 400 ఎకరాల భూములకు సాగు నీరు, 18 బోర్లు, 8 బావులలో భూగర్భ జలాలు పెరిగి వ్యసాయానికి మేలు కలుగుతుందన్నారు. ఈ పని చేపట్టడం వలన రైతులందరికీ మేలు జరగడంతో పాటు నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా తమకు ఉపాధి కల్పించే పనులు కల్పిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు.

వేసవిలో వలసలు తగ్గించి గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం

యశోద, కొత్తవేపకుప్పం ఉపాధి హామీ వేతనదారురాలు మాట్లాడుతూ ఈ కాలువ పనులు చేపట్టడం ద్వారా రైతుల బోర్లు, బావులలో నీటి మట్టాలు పెరిగి వ్యవసాయం చేసుకునేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా పశువులు, గొర్రెలు, మేకలు లాంటి జీవాలకు త్రాగు నీటి కొరత కూడా తీరుతుందన్నారు. ఈ పని ద్వారా తమకు రోజుకు రూ.307/- వరకు వేతనం లభిస్తోందని ఆమె తెలిపారు. వేసవి కాలంలో బయట ప్రాంతాలకు వలస వెళ్ళకుండా ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించినందుకు ప్రధాన మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపింది. వర్షపు నీటి ప్రతి చుక్కను భూమి ఒడిలో దాచే జల ధార జల హారతి పనులు గ్రామీణ జీవితాలకు కొత్త ఆశలను నింపుతున్నాయి. పూడికతీతతో మళ్లీ పరవళ్లు తొక్కే కాలువలు, నిండుకుండలా మారే చెరువులు రైతు పొలాలకు జీవధారగా మారుతున్నాయి. ఉపాధితో గ్రామాలకు చిరునవ్వులు చేకూరుతుండగా, పెరుగుతున్న భూగర్భ జలాలు భవిష్యత్ తరాలకు భరోసానిస్తున్నాయి.

# గిరిజనులు వంటావార్పుతో నిరసన

గిరిజనుల పట్ల సీఎండి, ఎస్ ఈ మొండి వైఖరి నశించాలి:

సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి





**తిరుపతి మే8 మనం న్యూస్:** తిరుపతి లోని గిరిజన కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో సీఎండీ, ఎస్ ఈ మొండి వైఖరి నశించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి దుయ్యబట్టారు.శుక్రవారం ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద జి దేవుడు కాలనీ గిరిజన కుటుంబాలు 5వ రోజు వంటావార్పుతో నిరసన దీక్ష చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పి.మురళి మాట్లాడుతూ కోరమీను గుంట జి దేవుడు కాలనీలో గత 20 సంవత్సరాలుగా చిన్నపాటి ఇల్లు నిర్మాణం చేసుకొని జీవనం సాగిస్తున్న గిరిజన కుటుంబాలకు విద్యుత్ మీటర్ల మంజూరు చేయకుండా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. కూటమి ప్రభుత్వం పేదల నివాసమున్న గృహాలకు పట్టాలు మంజూరు చేసి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని అబద్ధాల మాటల చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 2003 ,43(1) సెక్షన్ ప్రకారం పేదలు ఎక్కడ నివాసమున్న వారికి అత్యవసరమైన విద్యుత్ సౌకర్యం కల్పించాలని నిబంధనలు ఉన్న తిరుపతి సీఎం డి, ఎస్ ఈ కి వర్తించదని, పేదలపై చిన్నచూపు చూస్తున్నారని తెలపారు. గిరిజన కుటుంబాలు రోజువారి ప్రతి ఇల్లు తిరిగి చిట్టివెంట్రుకులు వ్యాపారం చేసుకుంటే తప్ప జీవనం జరగదని అలాంటి కుటుంబాలు ఐదు రోజులుగా విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేస్తుంటే కుటుంబాలు వీధిన పడే పరిస్థితికి విద్యుత్ అధికారులు తీసుకుని వచ్చారని వాపోయారు. కుటుంబాలలో తినడానికి కూడా నిత్యవసర వస్తువు లేక ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద కొంతమంది దగ్గర అడుక్కొని వచ్చిన వస్తువులతో అక్కడే వంట వార్పు చేసుకుని తింటున్నారని తెలిపారు.ఈరోజు రాత్రి నుంచి విద్యుత్ మీటర్లు వచ్చేంతవరకు ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్దే పండుకుంటామని అన్నారు. సిఎండి, ఎస్ ఈ పేదల పట్ల మొండివైఖరి విడనాడి పేదల నివాసాలకు విద్యుత్ మీటర్ల మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, నగర



కార్యవర్గ సభ్యులు ఎన్ శివ, ఎన్ డి రవి,పద్మనాభ రెడ్డి, జింకా నాగరాజు, ఎం రామకృష్ణ,గోవిందస్వామి, విజయమ్మ, ప్రమీలమ్మ, శ్రీనివాసులు, వెంకటేష్ శాఖ కార్యదర్శి మునీశ్వర్, నాగరాజు, శ్రీకాంత్, సిద్ధులమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి తాళాలు వేసి దొంగతనాలకు పాల్పడిన నిందితుడి అరెస్ట్

రూ.18 లక్షల 50 వేల నగదు, 126 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా పోలీసుల విజ్ఞప్తి.



**తిరుపతి, మనం న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు ఇంటి తాళాలు వేసి ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి, భారీ మొత్తంలో నగదు మరియు బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి క్రైమ్ పోలీస్ స్టేషన్ నందు అదనపు ఎస్పీ (క్రైమ్స్) వివరాలు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడు ఢిల్లీకి చెందిన లిఉలెక్ష్, (27)లిగా గుర్తించారు. నిందితుడు గత కొంతకాలంగా విలాసాలకు బానిసై, తిరుపతి నగర పరిసర ప్రాంతాల్లో ఇంటి యజమానులు బయటకు వెళ్లిన సమయాలను గమనించి, తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు 2024 సంవత్సరంలో తిరుపతి నగర పరిధిలో మొత్తం ఆరు చోరీ కేసులకు పాల్పడినట్లు అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి మొత్తం రూ.18,50,000 నగదు, సుమారు 126.135 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో బంగారు గొలుసులు, ఉంగరాలు, బంగారు చైన్లు, లక్ష్మీ డాలర్ చైన్, చెవిపోగులు, ఇతర బంగారు వస్తువులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. దర్యాప్తు కొనసాగుతోందని, ఈ నేరాలకు సంబంధించి మరిన్ని వివరాలను సేకరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. ముఖ్యంగా అదనపు ఎస్పీ (క్రైమ్స్) పర్యవేక్షణలో సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది సమన్వయంతో వేగంగా దర్యాప్తు నిర్వహించి కేసును విజయవంతంగా ఛేదించారు. ప్రజలు తమ ఇళ్లను కొంతకాలం ఖాళీగా వదిలి వెళ్లే సందర్భాల్లో పొరుగువారికి సమాచారం ఇవ్వడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం లేదా పోలీసువారికి సమాచారం ఇచ్చిన ఎల్ హెచ్ ఎం ఎస్ కెమెరాలను ఉచితంగా ఏర్పాటు చేస్తామని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 112 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తిరుపతి జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# గంగమ్మ జాతర సందర్భంగా అంబలి పంపిణీ

- వినాయక సాగర్ వాకర్స్ క్లబ్ చే విశిష్ట సేవలు



**తిరుపతి మే 8:** తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర సందర్భంగా స్థానిక కరకంబాడి రోడ్డు మార్గంలోని వినాయక సాగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం వాకర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కోనేటి రవిరాజు, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి గుణరాజు సుకుమార్ రాజు, రిటైర్డ్ రైల్వే ఉద్యోగి నారాయణరెడ్డి చేతుల మీదుగా భక్తులకు, వినాయక వాకర్ సభ్యులు రామమూర్తి రాజు రెడ్డప్ప రెడ్డి ప్రభాకర్ రెడ్డి దామోదరం చంద్రారెడ్డి జితేంద్రబాబు సదాశివరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రామిరెడ్డి రామిరెడ్డి ల ఆధ్వర్యంలో సాగర్ వాకర్ సభ్యులకు అంబిలి, మజ్జిగ, నీటిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సుబ్రహ్మణ్యం రాజు చంద్ర లు మాట్లాడుతూ గంగ జాతర సందర్భంగా వారం రోజులపాటు వినాయక సాగర్ ప్రాంగణంలో ప్రతిరోజు ఉదయం స్థానికులకు వాకర్ష సభ్యులకు ఉచితంగా అంబలి మజ్జిగ నీటి సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది నుంచి తాతయ్యకుంట గంగమ్మ జాతర సందర్భంగా ప్రతి ఏటా ఘనంగా నిర్వహించనున్నట్లు వారి పేర్కొన్నారు. ఎందుకో సహకరిస్తున్న వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్ష కార్యదర్శులకు అభినందనలు తెలిపారు. ఇందులో వినాయక సాగర్ వాకర్స్ సభ్యులు భాగస్వామి కావాలని వారి కోరారు.

# కిషోర్ బాలికలు రక్తహీనత బారిన పడకుండా పౌష్టికాహారం తీసుకోవాలి:!

ఐ,సి,డి,ఎస్, సూపర్వైజర్ భారతి



**పూతలపట్టు మే 8 మనం న్యూస్** : శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోర్ వికాస బాలికల వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమం పూతలపట్టు మండలంలో నిర్వహిస్తున్నట్లు పూతలపట్టు ఐసిడిఎస్ సూపర్వైజర్ భారతి తెలిపారు ఐరాల ప్రాజెక్టు ఆఫీసర్ నిర్మల ఆదేశాల మేరకు శు క్రవారంపూతలపట్టు మండలం తలపుల పల్లెలో కిశోరం వికాసం వేసవి సెలవుల స్పెషల్ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని సూపర్వైజర్ భారతి తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె యుక్త వయసు బాలికలతో మాట్లాడుతూ యుక్త వయసులో బాలికలకు ఐరన్ శరీరంలో తగినంత లేనప్పుడు అనీమియా వస్తుందన్నారు ఐరన్ అధికంగా ఉండడం కోసం ముఖ్యంగా ఆకుకూరలు గుడ్లు, మాంసం సిట్రిన్ పండ్లు తినడం వలన అధిక పోషణ ఐరన్ లభిస్తుందన్నారు కిశోర బాలికలు రక్తహీనత బారిన పడకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు అదేవిధంగా పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు కిషోర్ వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమాన్ని బాలబాలికల సమగ్ర అభివృద్ధికి కిషోర్ వికాసం వేసవి శిబిరాలు నిర్వహించాలని ఉన్నత అధికారుల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఏ,ఎన్,ఎం ,ఎం,ఎల్, హెచ్, పి,అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు ప్రతి అంగన్వాడి సెంటర్ నందు సమ్మర్ క్యాలండర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలియజేశారు.


# వెంకట రామాపురంలో ఫ్రైడే--డ్రై డే కార్యక్రమం :!



**పూతలపట్టు మే 8 మనం న్యూస్** :ఫ్రైడే --డ్రై డే కార్యక్రమాన్ని శుక్రవారం పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ పోలవరం సచివాలయం వెంకటరామాపురం గ్రామం లో జరుగు ఫ్రైడే డ్రై డే ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలు వడదెబ్బ ను తేలికగా తీసుకోవద్దని చాలా మంది నీరసం డెహైడ్రేషన్ అనుకుంటారు కానీ ఇది మెదడు గుండె కిడ్నీ పై అత్యవసర ప్రభావం సూపుతుందని వెంటనే చికిత్స చేయించకుంటే ప్రాణాపాయం సంభావిస్తుంది తెలిపారు అందువల్ల ఎవరు ఎట్టి పరిస్థితి లల్లో కూడా 10 గంటల పైన 4 గంటల వరకు ఎండలో తిరుగరాదని తెలిపారు నీరసం తలతిరగడం వికారం తరవాత గందరగోళం మాట తడబడుతూ ఫీట్స్ లక్షణాలు కనపడతాయని వెంటనే ఆసుపత్రి కి వెళ్లి చికిత్స తీసుకోవాలని తెలిపారు ఓ ఆర్ ఎస్ పాకెట్స్ ఆరోగ్య కార్యకర్త ఆశ కార్యకర్తలు అంగన్వాడీ దగ్గర ఎప్పుడు అందుబాటులో ఉంటాయని వాటిని ఉపయోగించి కొంత ఉపశమనం పొందాలని తెలిపారు ముఖ్యం గ వృద్ధులు చిన్నారులు గర్భిణీ స్త్రీ లు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఎండకు తిరగరాదని చల్లని ప్రదేశం లో నే ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమం లో ఆరోగ్య కార్యకర్త శిల్ప ఆశలు తేజోవతి శాంతమ్మ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సెస్సు బకాయిలు వెంటనే చెల్లించాలి

తిరుపతి ఇంచార్జ్ కమిషనర్ ని కోరిన జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి



**తిరుపతి మే 8 మనం న్యూస్:** ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి తిరుపతి ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ శారదా దేవిని తిరుపతి నగర పాలక సంస్థ నుండి 2007-08 నుండి 2023-24ఆర్థిక సంవత్సరము వరకు సుమారుగా రూ.27కోట్ల గ్రంథాలయ సెస్సు బకాయిలు వున్నాయని, గ్రంథాలయ సెస్ సకాలంలో చెల్లించని కారణంగా గ్రంథాలయ ఉద్యోగులకు సక్రమంగా జీతాలు,రిటైర్ అయిన వారికి పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని, గ్రంథాలయ సెస్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. నిధుల కొరత వున్న కారణంగా పాఠకులకు మెరుగైన సౌకర్యాలు మౌలిక వసతులుకల్పించలేకపోతున్నామని, కొత్త పుస్తకాలు, ఫర్నీచర్ కొనుగోలు, గ్రంథాలయ భవన రిపేర్లు చేయలేకపోతున్నామన్నారు. కమిషనర్,డైరెక్టర్,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విజయవాడ ప్రతి రోజు మునిసిపాలిటీలు వసూలు చేసే గ్రంథాలయ సెస్సును తదుపరి రోజు జిల్లా గ్రంథాలయ సంస్థలకు చెల్లించవలసినదిగా జి.ఓ కూడా జారీ చేశారన్నారు.అందుకు ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ శారదా దేవి సానుకూలంగా స్పందించి వెంటనే 49లక్షలు గ్రంథాలయ సెస్సు చెల్లిస్తామని, గత ఆర్థిక సంవత్సరమునకు సంభంధించిన 2 కోట్ల గ్రంథాలయ సెస్సు బకాయిలను ధఫాలుగా ప్రతి నెలా విడతలుగా చెల్లించ వలసినదిగా సంభంధిత అధికారులను ఆదేశించారు.అంతే కాకుండా ఈ ఆర్థిక సంవత్సరము నుండి వసూలు చేసే గ్రంథాలయ సెస్సును ప్రతి నెలా జిల్లాగ్రంథాలయ సంస్థ నిధులకు చెల్లించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ కలసిన వారిలో తిరుపతి శాఖా గ్రంథాలయ అధికారి జె శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# కాణిపాకం హుండీ లెక్కింపు ద్వారా 1,58,76,947 రూపాయలు ఆదాయం



**పూతలపట్టు కాణిపాకం మే 8 మనం న్యూస్ :**శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన హుండీ 22 రోజులకు లెక్కించగా రూ1,58,76,947 కోటి రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో పెంచల కిషోర్ శుక్రవారం తెలిపారు.బంగారం :-31.గ్రాములు ,వెండి :- 1. కిలో 20. గ్రాములు,,గో సంరక్షణ హుండీ ద్వారా - 19,180 రూపాయలు.,నిత్య అన్నదానం హుండీ ద్వారా - 1,43,720 రూపాయలు.,ఫారిన్ కరెన్సీ యు ఎస్ ఏ - 364. డాలర్ ,ఆస్ట్రేలియా - 500. డాలర్స్ కన్నడ 20. డాలర్,ఇంగ్లాండ్ 10. పౌండ్స్,యూఏఈ70. ద్రమ్స్ సింగపూర్- 52. డాలర్స్,మలేషియా 1. రింగేస్ట్, ఆదాయం వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పెంచల కిషోర్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో పాల్గొన్నవారు, దేవస్థానం చైర్మన్ మణి నాయుడు ట్రస్ట్ బోర్డ్ మెంబర్ నాగరాజు నాయుడు, డిఈఓ సాగర్ బాబు, చిత్తూరు అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, ఏఈఓలు - ఎస్వి కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ప్రసాద్, ధనంజయ, సిఎఫ్ఓ నాగేశ్వరరావు, పర్యవేక్షకులు - కోదండపాణి, శ్రీధర్ బాబు, బాలరంగస్వామి, దేవస్థానం సిబ్బంది, సేవకులు, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ, సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# చూడ అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో చర్చించి పలు నిర్ణయాలు తీసుకుంటాం

**చూడ చైర్మన్ కటారి హేమలత**

**చూడా పరిధిలో 27 ప్రదేశాలలో ప్రభుత్వ భూమిని గుర్తించాం**

**త్వరలో భూ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఆర్డీవోలతో, ఎమ్మార్వోలతో సమీక్ష సమావేశం**

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్**





**చిత్తూరు మే 8 మనం న్యూస్:** చూడ అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో చర్చించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది అని చూడ చైర్పర్సన్ కటారి హేమలత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు, చూడ అభివృద్ధి పనులపై సమీక్షించారు, కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఓఎస్డి వెంకటసుబ్బయ్య, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తిమ్మసముద్రం గ్రామం నందు హౌసింగ్ లేఅవుట్లు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసి ఉన్నదని, అందుకు అవసరమైన మౌలిక వసతులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు, లైసెన్స్ సర్వేయర్లు,ఆర్కిటెక్చర్ఇంజనీర్లు చూడకు చెల్లించాలని ఫీజులపై త్వరగా చెల్లించే విధంగా సమావేశంలో తీర్మానించడం జరిగిందని, చూడ పరిధిలో జరిగే వివిధ అభివృద్ధి పనులపై పాలక మండల ఈరోజు నిర్వహించిన సమావేశం ఆమోదించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు, త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన ఉంటుంది కనుక ఆ సమయంలోచూడ లో జరిగి అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని పోయి చర్చించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చూడా పరిధిలో ఆదాయ వనరులు కలిగిన ప్రాజెక్టులను చేపట్టేందుకు అనువైన ప్రభుత్వ/డీకేటీ భూములను గుర్తించే ప్రక్రియలో భాగంగా సంబంధిత ఆర్డీవోలతో, తహసీల్దారుల సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎల్ఏఆర్ ఆర్ యాక్ట్ -2013 కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారుభూ బ్యాంక్ మోనిటైజేషన్ కార్యక్రమంలో భాగంగాపూతలపట్టు, పీలేరు, జీడి నెల్లూరు, యాదమర్రి, ఎస్ఆర్ పురం, బంగారు పాల్యం , సదుం, కలకడ, కలికిరి, కె.వి పల్లి, గుడిపాల, ఐరాల, చిత్తూరు రూరల్, తవణంపల్లి, రొంపిచర్ల, పులిచర్ల, సోమల, నిమ్మనపల్లి, వాల్మీకిపురం, చౌడేపల్లి, గుర్రంకొండ,చిత్తూరు, అన్నమయ్య జిల్లాల పరిధిలోని పలు మండలాల్లో ప్రభుత్వ భూములు, డికెటి భూములు, గుట్టలు తదితర భూములను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ భూములపై అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టేందుకు త్వరలో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఇ చంద్రశేఖర్, సిపిఓ చంద్రమోహన్, టౌన్ ప్లానింగ్ అధికారి షణ్ముగం,సెక్రెటరీ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# రుయా ఆసుపత్రిలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సూపరింటెండెంట్ కు సిఐటియు వినతి**



**తిరుపతి మే8 మనం న్యూస్::** రుయా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎమ్ఎన్ఓ, ఎఫ్ఎన్ఓలు నాలుగో తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, రుయా ఆసుపత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కె. వేణుగోపాల్ మాట్లాడుతూ ఆసుపత్రిలో బెడ్ల సంఖ్యకు తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులపై అధిక పనిభారం పడుతోందన్నారు. రోజురోజుకు ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఎమ్ఎన్ఓ, ఎఫ్ఎన్ఓలు, ఇతర సహాయక సిబ్బందిని తక్షణమే నియమించాలని కోరారు. ముఖ్యంగా చిన్నపిల్లల వార్డులో ఒక్క ఎమ్ఎన్ఓ, ఎఫ్ఎన్ఓ మాత్రమే విధులు నిర్వహించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అక్కడ కూడా తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. మొత్తం 12 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సూపరింటెండెంట్కు అందజేశారు.వినతిపత్రంపై స్పందించిన రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సమస్యలను తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇప్పటికే కొన్ని మార్పులు చేపట్టినట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి, రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో యాజమాన్యంఉద్యోగులు కలిసి ఐక్యతతో పనిచేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేస్తే ఆసుపత్రికి మంచి పేరు తీసుకురాగలమన్నారు. అలాగే ఇటీవల కొత్తగా జాయిన్ అయిన 12 మంది ఎఫ్ఎన్ఓ, ఎమ్ఎన్ఓలకు గత ఆరు నెలలుగా పూర్తిస్థాయి వేతనాలు అందక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని నాయకులు ప్రస్తావించగా, ఆ సమస్య పరిష్కారానికి ఇప్పటికే చర్యలు ప్రారంభించామని, త్వరలోనే సానుకూల పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని సూపరింటెండెంట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి నాలుగో తరగతి ఉద్యోగస్తుల సంఘం కార్యదర్శి ఏ. నరసింహులు, అధ్యక్షులు జి. మునిచంద్ర, కోశాధికారి శివకుమార్, కార్యదర్శి బి. గురవయ్య, మధు, నాంపల్లి సుబ్రహ్మణ్యం, రాధా, నాగ, పద్మలత, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**జే ఎం ఓ డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్**



**రామచంద్రపుర, మే 08, మనం న్యూస్:** గ్రామాలలో ప్రజలు అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కడప మలేరియా ఆఫీసర్ డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్ కోరారు. శుక్రవారం మండలంలోని సి.రామాపురం పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో ఫ్రైడే - డ్రై డే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు డ్రై డే యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే కీటక జనిత వ్యాధులు తరిమికొట్టొచ్చన్నారు. ప్రజలు డెంగ్యూ, చికున్ గుణ్య ,మలేరియా, ఫైలేరియా ,మెదడు వాపు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు, ప్రతి శుక్రవారం అన్ని గ్రామాల్లో ఫ్రైడే - డ్రై డే నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవిలో ప్రజలు వడదెబ్బకు వైద్య ఆరోగ్య సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కాలనీలో ఇంటింటికి వెళ్లి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జి మోహన్ బాబు, ఎం పి హెచ్ ఓ లు నిత్యపూజయ్య,రమేష్ బాబు ,పర్యవేక్షకులు సుబ్రహ్మణ్యం, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రావారిపాలెం వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షునిగా శేషారెడ్డి

**పదవి ఇచ్చినందుకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డిలకు సత్కారం**



**తిరుపతి, మే 8, మనం న్యూస్:** ఎర్రావారిపాళెం మండల వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షునిగా నియమితులైన శేషారెడ్డి మంగళవారం చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. తనపై ఎంతో నమ్మకంతో పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆ ఇద్దరినీ శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డిలు మాట్లాడుతూ మండలంలో విద్యార్థి విభాగం తరపున బాధ్యతగా పనిచేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై పోరాటం చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. గ్రామ స్థాయిలో పార్టీని పటిష్టం చేయడానికి కృషిచేయాలన్నారు. తనవంతు బాధ్యతగా మండలంలో పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకు వస్తామని శేషారెడ్డి వారికి హామీ ఇచ్చారు.

## అమ్మవారి అంబలి - పార్కులో పంపిణి.

**మున్సిపల్ ప్రకాశం పార్క్ వాకర్స్ అసోసిషన్.**



**తిరుపతి మే 8 మనం న్యూస్ :** తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర మహోత్సవాలు సందర్భంగా మున్సిపల్ ప్రకాశం పార్క్ వాకర్స్ అసోసిషన్ ఆధ్వర్యంలో అమ్మవారి అంబలిని పార్కులో పంపిణీ చేశారు. స్థానిక మున్సిపల్ పార్కులో ప్రతిరోజు ఉదయం 7:30 కు దాతల సాయంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగా శుక్రవారం శివయ్య విగ్రహం ఎదుట అమ్మవారి చిత్రపటం కు పూజలు నిర్వహించి పార్కులో వాకర్ సార్ ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి అమ్మవారిని పంచిపెట్టారు . ఈ సందర్భంగా దాతలకు నాయకులు అసోసియేషన్ వారు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ , జగన్నాదం, గోపి, శ్రీకాంత్, మనోహర్ ఆచారి , వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చీకూరిపల్లెలో మహాభారత యజ్ఞంలో భాగంగాఎనిమిదవ రోజు అర్జునుని తపస్సు

**బంగారుపాలెం మే 8. మనం న్యూస్ :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల పరిధిలోని చీకూరిపల్లి గ్రామం నందు గ్రామస్తులు మహాభారత యజ్ఞంలో భాగంగా అర్జునుని తపస్సు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అర్జున తపస్సులో భాగంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి అర్జునుడు తవుసుమాను ఎక్కేటప్పుడు మెట్టు మెట్టుకు పాటలు పాడుతూ భక్తులను ఆకర్షిస్తూ తవసు మానును ఎక్కేటప్పుడ్డు సంతానం పిల్లలు లేనివారు అర్జునుడు తపస్సుమాను నుండి విసిరే బొరుగులు పూలు కోసం సంతానం లేనివారు కొంగుపట్టి సంతానం కోసం మ్రొక్కులు మ్రొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరుపల్లి, కాటప్ప గారిపల్లి, కేజీ సత్రం, పామినివాండ్ల ఊరు,చీకురుపల్లి, సి ఆర్ కాలనీ గ్రామస్థులు, యువత,మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి సత్యప్రసాద్

**శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర**



**తిరుపతి మే 8 మనం న్యూస్ :** శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర మహోత్సవాలు సందర్భంగా శుక్రవారం తిరుపతి గ్రామ దేవత శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు , బిజెపి నాయకులు చామంతి శ్రీనివాస్, గుండాల గోపి, లను శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ మైనార్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టు చాలా వాళ్ళు కప్పి అమ్మవారి మాలలను వేసి సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## కిషోరి వికాసం కార్యక్రమంలో రక్తహీనతపై అవగాహన



**చిత్తూరు, మే 8 మనం న్యూస్:** వివిధ శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న కిషోరి వికాసం సమ్మర్ క్యాంప్‌లో భాగంగా రక్తహీనత, బాలికల ఆరోగ్య సమస్యలు, బాలల హక్కులు, బాల్య వివాహాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నగరంలోని మంగసముద్రం ఎంపీపీ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కిషోరి బాలికలకు ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం ప్రాధాన్యతపై వివరించారు. చిన్న వయస్సులో బాలికలకు వివాహం చేయడం వల్ల గర్భధారణ సమయంలో అనేక ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశముందని, పుట్టే శిశువుల్లో అంగవైకల్యాలు వచ్చే ప్రమాదం ఉంటుందని తెలిపారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి వివాహాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అత్యవసర పరిస్థితుల్లో బాలికల రక్షణ కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో కె. శ్యామ్ సుగుణ కుమారి, సూపర్వైజర్ పుష్పవతి, డీసీపీవో సుబ్రమణ్యం, జీఓ రియల్ ఎన్‌జీఓ ప్రతినిధి రామారావు, పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మావతి, అడ్మిన్ సెక్రటరీ కుమార్, ఎడ్యుకేషన్ సెక్రటరీ సతీష్ కుమార్, ఏఎన్ఎమ్ ధరణి, ఎంఎస్కే కళావాణి, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

## పల్లవోలు కస్పాలో నేడు శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవం



**మదనపల్లె, మే 08,మనం న్యూస్.** శనివారం సాయంత్రం శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జ్యోతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు పుష్ప పల్లకి బ్యాండ్ సెట్ మేళతాళాలు బళ్లారి డ్రమ్స్, బాణాసంచా అమ్మవారి వేషధారణ తో ఘనంగా రేపు సాయంత్రం7 గంటల నుంచి ఉత్సవాలు జరుగుతాయి అని అమ్మవారి ఊరేగింపు రాత్రి 10గంటలకు కలదని తెలియజేశారు అలాగే ఉదయం పంచామృత అభిషేకము విశేష పూజలు ఉంటాయి నిర్వాహకులు టీచర్ పురం వెంకటరమణ మోడెమ్ నాగరాజు దేవపట్ల వెంకటరమణ బొమ్మల రాజా హరికృష్ణ పుర్రు ఈశ్వరయ్య కదిరి గురుమూర్తి, భాస్కర్,మురళి, సహదేవ, ఎల్లయ్య మరియు యువత తెలియజేశారు.

## సామాన్య జననేత జోసఫ్ విజయ్.

**పడి లేచిన కెరటం విజయ్.**

**అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన దళిత యువనేత**

**చంద్రశేఖర్ జోసెఫ్ విజయ్., శ్రీరామ్**



**పీలేరు మే 8మనం న్యూస్.:** తమిళనాడు ముఖ్యమంత్రిగా టీవీకే పార్టీ అధినేత సినీ హీరో జోసఫ్ విజయ్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆంధ్ర ప్రదేశ్ పీలేరు నుండి 100 మంది దళితులతో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తానని సంకల్పంతో ఉన్న పీలేరుకు చెందిన శ్రీరామ్. ఈ సందర్భంగా గురువారం మనం న్యూస్ తో మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో మొదటిసారిగా ఒక దళితుడు పార్టీ పెట్టి ఎన్నికల్లో పోటీ చేసిన మొదటి సారి విజయ దుందుభి మోగించి,ఏ పార్టీ లతో ఎటువంటి పొత్తులు పెట్టుకోకుండా108 స్థానాలు కైవసం చేసుకున్న యువనాయకుడుజోసెఫ్ విజయ్. భారతదేశ యావత్ దళితుల హృదయాలలో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నాడని ఇలాంటి ఆసామాన్యమైన సంఘటనలుచూస్తేవింటే ప్రత్యేకంగా నాకు చెప్పలేనంత ఆనందంగా ఉందని భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా జోసఫ్ విజయ్ లాంటి సత్తా ఉన్న దళిత యువకులు అధిష్టానాన్ని అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని. ఎన్నికల్లో పోటీ చేసిన మొదటి సారి తన స్టామినా డబ్బులు పంచకుండానే గెలిచిన ఏకైక పార్టీ ఉందంటే అది ఒక్క టీవీకే పార్టీ నేనని,ఆ క్రెడిట్ అంతా జోసఫ్ విజయ్ కే దక్కుతుందని తన అభిప్రాయాన్ని వెల్లబుచ్చారు శ్రీరామ్. ఏదేమైనా భారతదేశంలో జరిగే ఎన్నికల్లో ప్రలోభాలకు మందులు,డబ్బులు పంచకుండా స్వేచ్ఛగా ప్రతిభను చూసి ఓటు వేసే రోజులు రావాలని నిస్వార్థ రాజకీయాలు చేయాలని అలాంటి నాయకులను ప్రజలు ఆశీర్వదిస్తారని అలాంటి ప్రజాప్రతినిధులను అందలమెక్కిస్తారని అలాంటి వారి కోసమేప్రజలు ముక్తకంఠంతో ఓటనే ఆయుధాన్ని ఉపయోగించాలని ప్రతి రాష్ట్రము ఒక జోసఫ్ విజయ్ ని ఆదర్శంగా తీసుకోవాలని తన ఆకాంక్షను తెలియజేశారు. భవిష్యత్తులో దళితుల ఐకమత్యమే బలంగా కొనసాగాలని ఆయన అన్నారు.

రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

మే 19 వరకు దరఖాస్తులు. చేసుకోవాలని వ్యవసాయ సంచాలకులు శివకుమార్.

చౌడేపల్లి మే 8 మనం న్యూస్... పుంగనూరు డివిజన్ పరిధిలోని పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సోదం మండలాల రైతులకు రాహీవీ పథకం కింద వ్యవసాయ యంత్ర పరికరాలను సబ్సిడీపై అందించనున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్ తెలిపారు. 2025-26 సంవత్సరానికి రూ.31.07 లక్షల సబ్సిడీ నిధులు కేటాయించారని పేర్కొన్నారు.ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, స్ప్రేయర్లు, కోత నూర్పిడి యంత్రాలు, విత్తే, నాటే యంత్రాలు తదితర పరికరాలపై ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు మరియు మహిళలకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు.ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే సబ్సిడీ వర్తిస్తుందని, 2024-25లో లబ్ధి పొందిన వారు అర్హులు కాదన్నారు. ట్రాక్టర్ ఆధారిత పరికరాలకు ట్రాక్టర్ ఆర్సీ కాపీ తప్పనిసరిగా సమర్పించాలన్నారు.రైతులు మే 19లోపు రైతు సేవా కేంద్రాలు లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికను లాటరీ విధానంలో నిర్వహించి, ఎంపికైన వారికి మొబైల్ సందేశాల ద్వారా సమాచారం అందజేస్తామని తెలిపారు.మే 23 నుంచి 25 వరకు లాటరీ ప్రక్రియ నిర్వహించి, ఎంపికైన రైతులు మే 26 నుంచి జూన్ 9లోపు తమ వాటా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. అనంతరం జూన్ 26లోపు యంత్రాలను సరఫరా చేస్తారని వెల్లడించారు.

## ఆమెనుగుంట పంచాయతీనేడు సింగిరిగుంటలో విజయ వినాయక స్వామి కళ్యాణోత్సవం.



**చౌడేపల్లి మే 8 మనం న్యూస్ :** మండలంలోని సింగిరిగుంటలో ఈనెల 9న విజయ వినాయక స్వామి కళ్యాణోత్సవం నిర్వహించబడినని నిర్వాహకులు తెలిపారు సిద్ది బుద్ది శ్రీ విజయ వినాయక స్వామి కళ్యాణోత్సవం 10వ వార్షికోత్సవం జరుగునని వారు తెలిపారు పక్తాదులందరూ హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు

## ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మగోశాల సంరక్షణకు రూ లక్ష విరాళం.



**చౌడేపల్లి మే 8 మనం న్యూస్ :** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయ స్వాధీనంలోని గోశాల సంరక్షణకు దాత రూ లక్ష విరాళంగా అందించారు తిరుపతికి చెందిన సునంద కుమార్ రెడ్డి ఉషారాణి లు బోయకొండ గంగమ్మ ఆలయంలోని ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు రూ లక్ష నగదును అందించారు దాతలను అధికారులు సాదరంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు మండపంలో వేద ఆశీర్వాదం అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికార ఆర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## పుదీపట్లవైష్ణవి ఆలయంలో శుక్రవారం పూజలు.



**చౌడేపల్లి మే 8 మనం న్యూస్ :** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా అమ్మవారికి , అభయాంజనేయ స్వామికి, నాగ భైరవ స్వామి కి,ఆలయ అర్చకరాలు శ్రావణి ఉదయమే పంచామృత అభిషేకం చేసి అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈరోజు ఉభయ దారులుగా పుంగనూరుకు చెందిన బాలాజీ రావు ధర్మపత్ని అనసూయ అమ్మవారికి మంగళసూత్రం సమర్పించారు చౌడేపల్లి పుంగనూరు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## రేషన్ కార్డులకు 100 శాతం ఈకేవైసీ చేయాలి.



**రామచంద్రపురం** : మండలంలోని రేషన్ కార్డుదారులందరూ రెండు రోజుల్లో డీలర్ల వద్ద ఈ కేవైసీ చేసుకోవాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు తెలిపారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో ఎఫ్ పి షాప్ డీలర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 రెవెన్యూ గ్రామాలలోని 31 చౌక దుకాణాలలో 28052 రేషన్ కార్డులకు గాను 26417 రేషన్ కార్డులకు ఈ కేవైసీ పూర్తయిందని,721 మంది ఐదు సంవత్సరాలు లోపు వయసు కలిగిన వారు ఉన్నారని, 914 మంది ఇంకా ఈ కేవైసీ నమోదు చేసుకోలేదని ఆయన తెలిపారు. సివిల్ సప్లై డిటి యుగంధర్ మాట్లాడుతూ ఈకేవైసీ నమోదు చేసుకొని వారు రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి వెంటనే చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కేవైసీ ని 100% పూర్తి చేయాలని డీలర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో డీలర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత వరదరాజుల స్వామి కళ్యాణోత్సవం :!





**పూతలపట్టు మే 8 మనం న్యూస్ :** శ్రీదేవి భూదేవి సమేత వరదరాజ లస్వామి దేవాలయం వద్ద శుక్రవారం సాయంత్రం కళ్యాణోత్సవం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది కళ్యాణోత్సవ కార్యక్రమానికి కార్యనిర్వహకులు పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి సతీమణి హరిత రెడ్డి దంపతులు స్వామి వద్ద ప్రత్యేక పూజలు చేయడం జరిగింది కళ్యాణోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు ఆలయ అర్చకులు వాసుదేవా చారి ప్రత్యేకంగా స్వామివారికి అలంకరణ చేసి వేదమంత్రాలు చదివి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు మహిళలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు కార్యక్రమంలో గ్రామస్తులు కార్యనిర్వహకులైన మునిరాజేంద్రగుప్త, శేఖర్ నాథ్ శెట్టి, గిరిబాబు బాబు, మెడికల్ చిట్టిబాబు రెడ్డి ,నాగరాజు, రమణ ,అమర్నాథ్, వినాయక ,ఉదయ్ రాజ్, సుబ్రహ్మణ్య రెడ్డి ,చుట్టుపక్కల గ్రామస్తులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కిషోరి వికాసం సమ్మర్ క్యాంప్ పై పిల్లలకు అవగాహన కార్యక్రమం.

**కార్యక్రమంలో మండల సిడిపిఓ వినీత శ్రీ.**



**బంగారుపాలెం మే 8. మనం న్యూస్ :** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం తుంబకుప్పం సచివాలయం నందు కిషోరి వికాసం సమ్మర్ క్యాంపు కార్యక్రమం మండల సిడిపిఓ వినిత శ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్వైజర్ పామీద బేగం మాట్లాడుతూ, కిషోరి పిల్లలకు అనిమీయ గురించి అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలు మంచిగా ఎలా నడుచుకోవాలి అనే దానిపై పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. చెడు ప్రవర్తనలకు అలవాటు కాకూడదని పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్యామల, అంగన్వాడి వర్కర్స్ సుజనకుమారి, విమల, అమృత,హేమ, మమత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

### అటవీ శాఖ అభ్యంతరాలపై మూడు రహదారులు ఏర్పాటుపై పరిశీలించిన అటవీశాఖ అధికారులు మరియు టీడీపి నాయకులు



**బంగారుపాలెం మే 8 మనం న్యూస్. :** పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలో అటవీ భూభాగంలో ఉన్న మూడు రోడ్ల తారు నిర్మాణ పనులకు సంబంధించి నెలకొన్న సమస్యలపై అధికారులు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. కేమ్ కండిగ (కంతల చెరువు) వరకు ఉన్న =&దీ రోడ్డు, బంగారుపాళ్యంకొదలమడుగు పంచాయతీరాజ్ రోడ్డు, తుంబపాలెం ఎస్ టీ కాలనీ నుంచి దేవళంపేట ఎస్ టీ కాలనీ వరకు ఉన్న పిఐ యు రోడ్లలో కొంత భాగం అటవీ భూభాగంలో ఉండటంతో తారు రోడ్డు నిర్మాణాలకు అడవి శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సమస్యలను మండల పార్టీ గౌరవ అధ్యక్షులు ఎన్. పి.ధరణి ప్రసాద్ ఇటీవల చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ దృష్టికి తీసుకెళ్లగా, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు నివేదిక సమర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఎన్. పి జయప్రకాష్, ఎన్. పి.ధరణి ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసమూర్తి, అటవీ శాఖ అధికారులు, ఎఫ్ ఎస్ ఓ మోహన్ మురళి, బీట్ ఆఫీసర్ శంకర్, =&దీ డి ఇ ఇ శీధనలక్ష్మి, ఏ ఈ ఆదికేశవులు తదితరులు రోడ్లను పరిశీలించారు. అధికారులు మాట్లాడుతూ త్వరలోనే సంబంధిత ఉన్నతాధికారులకు నివేదికలు పంపించి తారు రోడ్డు నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, రైతు అధ్యక్షులు గజేంద్ర, యూనిట్ ఇంచార్జ్‌లు శీను, బాలకృష్ణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నాగరాజు, క్లస్టర్ ఇంచార్జ్ రమేష్, కేఎం కండిగ టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడు, నటరాజ, భూపతి, సుబ్రహ్మణ్యం, ఢిల్లీ బాబు, రిషికేశవులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### రాగిమానిపెంట గ్రామంలో 25 లక్షల అంచనా తో ప్రభుత్వ పశు వైద్య శాల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మండల గౌరవ అధ్యక్షులు జయప్రకాష్, ..

**బంగారుపాలెం మే 8 మనం న్యూస.** తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు ఎంపీ జయ ప్రకాష్.మండల అధ్యక్షుడు ఎంపీ ధరణి ప్రసాద్ పరిశీలించారు శుక్రవారం మండలంలోని రాగి మాను పెంట లో పశువైద్య శిబిరాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్ బాలకృష్ణ కు సూచించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు రాధాకృష్ణ నాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నాగరాజు నాయుడు, యూనిట్ ఇంచార్జ్ శీను, టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న శాసనసభ్యులు పెద్ది రెడ్డి



**మనం న్యూస్ సదుం మే :8** :అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం నడిగడ్డ గ్రామంలో ఇటీవల కొత్తగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని గ్రామస్తులు నిర్మించారు. ఈ ఆలయంలో గురువారం రాత్రి గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య, వాస్తు శాంతి ,వాస్తు హోమం, అష్ట బలి ,దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం మండపారాధన, అంకురార్పణ, జలదివాసం, ధాన్యాధివాసం నిర్వహించారు. అనంతరం గణపతి హోమం, నవగ్రహ హోమం ,లక్ష్మీ సుదర్శన హోమం, విష్ణు సహస్రనామ హోమం, లక్ష్మీ హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం యాగ పూజ చేసి అనంతరం సహస్రనామార్చన, దీప కలశ పూజ జరిపించారు. ఈ సందర్భంగా గోపుర కలశ ప్రతిష్ట, నవరత్న స్థాపన యంత్ర స్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పాల్గొనిప్రత్యేక పూజలో పాల్గొని కలశాలకు, వెంకటేశ్వర స్వామి వి గ్రహానికి పూజలు నిర్వహించారు.

## ప్రజల ఆకాంక్షల సారథి చంద్రబాబు: శ్రీకాళహస్తి టీడీపీ నాయకుల ప్రశంసలు



**శ్రీకాళహస్తి, మే 08,మనం న్యూస్:** గత 23 నెలల పాలనా కాలంలో సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలోనూ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలను నమోదు చేసిందని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. మొదటగా సూపర్ సిక్స్ హామీలను పథకాలుగా నెరవేర్చి సూపర్ హిట్ అనిపించే విధంగా తల్లికి వందనం పథకానికి గాను 67.27 లక్షల మంది విద్యార్థులకు సుమారు 10,090 కోట్ల రూపాయలు సాయం అందించిన ఘనత ఎన్డీయే కూటమి ప్రభుత్వానిది అని కొనియాడారు. అలాగే... స్త్రీ శక్తి, దివ్యాంగ శక్తి, దీపం 2 పథకం కింద ఇప్పటికే 4 కోట్ల సిలిండర్లు పంపిణీ, అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతులకు 3 విడతలు కలిపి 8, 985 కోట్లు జమ, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛను పథకము కింద 63,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిబద్ధతను చూపిస్తున్న గొప్ప ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వం యొక్క సొంతం అని కొనియాడారు.

అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యంగా చేసుకొని చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పెట్టుబడులకు సురక్షితమైన ప్రాంతంగా తీర్చిదిద్ది, జాతీయ మరియు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రత్యేకంగా ఆహ్వానించి, ఇతర రాష్ట్రాల కన్నా మెరుగైన ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాకతో రాయలసీమ మరియు ఉత్తరాంధ్ర పెట్టుబడులకు స్వర్గధామంగా మారిపోయాయని, ఇందులో విశాఖపట్నం ఐటి రంగ పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూలమైన ప్రాంతంగా అంతర్జాతీయ ఖ్యాతి గడించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వస్తు ఉత్పత్తి, సేవా రంగాలు మరియు ఐటీ రంగాల్లో పెట్టుబడులు సాధించడానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, అందులో భాగంగా 28 నూతన పాలసీలు, పరిశ్రమలకు రాయితీల కోసం దేశంలో తొలిసారి ఎస్క్రో ఖాతాలు ఏర్పాటు చేయడం, ఒక్క ఏడాదికి దేశంలోని పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి సాధించడం ద్వారా చంద్రబాబు నాయుడు బిజినెస్ రిఫార్మర్ అవార్డు సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. జ×× సమ్మిట్ లో 538 ఒప్పందాలు చేసుకొని రూ.11.38 లక్షల కోట్ల పెట్టుబడులు, 13.95 లక్షల ఉద్యోగాలు సాదించారని, 17 ూఖీదీ సమావేశాల్లో రూ.11,37,222 కోట్ల రూపాయల పెట్టుబడులు, 10,01,147 లక్షల మందికి ఉపాధి అవకాశాల కల్పన, 175 నియోజకవర్గాల్లో మీవీజు పార్కులు ద్వారా వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ఆలోచనలు సాకారం చేయడానికి కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడు గారి నిబద్ధతను ప్రతీ ఒక్కరూ కొనియాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు చాంద్ బాషా, గాజుల భగత్, గంగనపల్లి రమేష్, సులేమాన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చెంతకు..బొజ్జల ఆత్మీయ పలకరింపు



**శ్రీకాళహస్తి, మే 08,మనం న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎంపేడు ఈశ్వర్ రెడ్డిని వారి నివాసంలో పరామర్శించి, ఇటీవల వారు చేయించుకున్న మోకాలి శస్త్రచికిత్స అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంపేడు గ్రామ ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి అల్పాహారం చేస్తూ వారితో ఆత్మీయంగా సమయాన్ని గడిపారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు గ్రామాభివృద్ధి అంశాలపై చర్చించి, వాటి పరిష్కారానికి హామీ ఇస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి-శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి




**శ్రీకాళహస్తి, మే 08,మనం న్యూస్:** శ్రీకాళహస్తిలోని పి.ఆర్. గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన 'ప్రజా విన్నపాల స్వీకరణ' కార్యక్రమంలో నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన ప్రజల సమస్యలను శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అందిన అర్జీలలో అధిక శాతం రెవెన్యూ సమస్యలే ఉండటం గమనార్హం. గత వైకాపా పాలనలో ఆ పార్టీ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం భూ రికార్డులను తారుమారు చేసి రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తం చేయడం వల్లే నేడు సామాన్యులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,గత ప్రభుత్వ అవినీతిని ప్రక్షాళన చేసి పారదర్శకమైన పాలన అందించడమే మన కూటమి ప్రభుత్వ లక్ష్యమని హామీ ఇస్తూ, ప్రతి విన్నపాన్ని చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## అన్ని సేవల కన్నా "గోసేవే" గొప్ప

**- శ్రీ కామధేనువు గో సంరక్షణ నిర్వహణ అభినందనీయం - కోనేటి రవిరాజు**



**తిరుపతి మే 8:** సమాజంలో అన్ని సేవల కన్నా గో సంరక్షణ తోపాటు గో సేవే ఎంతో గొప్పదని అఖిల భారత క్షత్రియ మహాసభ ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనేటి రవిరాజు పేర్కొన్నారు. తిరుపతి సమీపం పాడిపేటలోని శేషాద్రి నగర్ లో శ్రీ కామదేనువు గో సంరక్షణ నిర్వహణ సేవలను ఆయన తన మిత్ర బృందం రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి గుండ్రాజు సుకుమార్రాజు, విశ్రాంత రైల్వే సీనియర్ ఉద్యోగి నారాయణరెడ్డి, ఏ బి కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు రామచంద్రరాజులతో కలిసి సందర్శించి మోహనా చారి కుటుంబ సభ్యులను అభినందించారు. గోపూజ నిర్వహించి హిందూ సంస్కృతి సాంప్రదాయంలో భాగంగా శాస్త్రోక్తంగా నిర్వాహకులు పూజలు చేసి ఆశీర్వదించారు. గోశాలలో ఉన్న గోవులకు హిందూ దేవతల పేర్లు పెట్టి పిలవడం తమను ఎంతో ఆకర్షించిందన్నారు. గోశాల నిర్వాహక మోహనా చారి కుటుంబ సభ్యులు గోవులకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సందర్శకులకు నిర్వాహకుడు పుస్తక వితరణ చేసి గోపూజ నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సందర్శకులు మాట్లాడుతూ తమ పుట్టినరోజు,పెళ్లిరోజు, ప్రత్యేక దినాలలో గోశాలను సందర్శించి గోవులకు అవసరమైన గడ్డి, దానాను అందించనున్నట్లు పేర్కొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

**మే 19 వరకు దరఖాస్తులు. చేసుకోవాలని వ్యవసాయ సంచాలకులు శివకుమార్.**




**చౌడేపల్లి మే 8 మనం న్యూస్** :పుంగనూరు డివిజన్ పరిధిలోని పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సోదం మండలాల రైతులకు ూహీూవీ పథకం కింద వ్యవసాయ యంత్ర పరికరాలను సబ్సిడీపై అందించనున్నట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్ తెలిపారు. 2025-26 సంవత్సరానికి రూ.31.07 లక్షల సబ్సిడీ నిధులు కేటాయించారని పేర్కొన్నారు. ట్రాక్టర్లు, మినీ ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, స్ప్రేయర్లు, కోత నూర్పిడి యంత్రాలు, విత్తే, నాటే యంత్రాలు తదితర పరికరాలపై ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు మరియు మహిళలకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు.ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే సబ్సిడీ వర్తిస్తుందని, 2024-25లో లబ్ధి పొందిన వారు అర్హులు కాదన్నారు. ట్రాక్టర్ ఆధారిత పరికరాలకు ట్రాక్టర్ ఆర్సీ కాపీ తప్పనిసరిగా సమర్పించాలన్నారు.రైతులు మే 19లోపు రైతు సేవా కేంద్రాలు లేదా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికను లాటరీ విధానంలో నిర్వహించి, ఎంపికైన వారికి మొబైల్ సందేశాల ద్వారా సమాచారం అందజేస్తామని తెలిపారు. మే 23 నుంచి 25 వరకు లాటరీ ప్రక్రియ నిర్వహించి, ఎంపికైన రైతులు మే 26 నుంచి జూన్ 9లోపు తమ వాటా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. అనంతరం జూన్ 26లోపు యంత్రాలను సరఫరా చేస్తారని వెల్లడించారు.

## రాగి మాను పేట పాఠశాలతో ఎన్ఆర్ఐ విక్రం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు 10 ల్యాప్టాప్ లో పంపిణీ.



**బంగారుపాలెం మే 8 మనం న్యూస్.** బంగారుపాలెం మండలంలోని రాగి మానుపెంట. పాఠశాల మూసేసిన సందర్భంగా నూతనంగా ప్రారంభించడం సందర్భంగా శు క్రవారం ఉదయం 12 గంటల ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎన్ఆర్ఐ విక్రమ్. వారి సిబ్బంది పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి విద్యార్థుల కోసం 10. లాప్టాప్ లను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు కావాలని అన్నారు. అనంతరం గ్రామానికి నా వంతుగా కొంత సహాయం అందిస్తామని అన్నారు. విద్యార్థులు లాప్టాప్ నేర్చుకుని మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అలాగే గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండి ఏ పనైనా సాధించవచ్చునని అన్నారు. అనంతరం విద్యార్థులకు కలిపి ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు ప్రజ పెట్టారు. విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

### భారతీయ స్టేట్ బ్యాంక్ నందు మెసెంజర్లు, ఆర్మూర్ గాడ్స్ లను, ఎస్బిఐ సిబ్బంది లో కొరత పాలసీ సమస్యలను వెంటనే పరిష్కారం




**బంగారుపాలెం మే 8 మనం న్యూస్.** బంగారుపాలెం మండలంలోని స్టేట్ బ్యాంకులో కోసం ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ ఇండియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో మే 25, 26 వ తేదీలలో దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిందని ఫెడరేషన్ జనరల్ సెక్రెటరీ ఎల్ చంద్రశేఖర్ పిలుపుమేరకు సమ్మెకు ఆల్ ఇండియా ఎస్బిఐ సిబ్బంది సమ్మె నందు పాల్గొనుచున్నారు. ఈ విషయాలపై యాజమాన్యంతో పలుమార్లు చర్చలు తెలిపిన సమస్యలు పరిష్కారం కాలేదని కనుక సమ్మె నందు ఎస్ బి ఐ సిబ్బంది అందరూ పాల్గొని తక్షణమే ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని కోరడమైనది. బంగారుప పాళ్యం బ్రాంచ్ నందు యూనియన్ నాయకులు వంశీకృష్ణ,శివ మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీధర్ వర్మ మీడియా కోఆర్డినేట్ సభ్యులుగా ఎంపిక

**నెల్లూరు మహానాడుకు శ్రీధర్ వర్మ కు అవకాశం**



**తిరుపతి మే 8 మనం న్యూస్:** నెల్లూరులో ఈనెల 26,27,28 తేదీలలో జరగనున్న తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు పండుగకు మీడియా కమిటీ సభ్యుల్లో శ్రీధర్ వర్మను ఎంపిక చేయడం జరిగింది. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప ల్లా శ్రీనివాసరావు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ తనపై బాధ్యతతో నెల్లూరులో జరుగునున్న మహానాడు పండుగకు మీడియా కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం పట్ల పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ కోసం తాను మరింత బాధ్యతగా పనిచేస్తానని తెలియజేశారు. ఈయన ఎంపిక పట్ల పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు హ ర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ముత్యాలమ్మ కొలుపు



**పిచ్చాటూరు మే 8 మనం న్యూస్ :** మండలంలోని కీలపూడి గ్రామంలో శుక్రవారం ముత్యాలమ్మ కొలుపు ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఏటా నిర్వహించే ఈ కొలుపు ఉత్సవంలో భాగంగా మొదటి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. జాతర సందర్భంగా గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. నెల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ ఆర్థో స్పెషలిస్ట్ డాక్టర్ దివ్య క్యాంపుకు వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కొలుపు సందర్భంగా మధ్యాహ్నం గ్రామస్తులకు,భక్తులకు బిజెపి జిల్లా నేత పాల పద్మనాభం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వేసవి సెలవుల లో కిశోరి వికాశం శిక్షణ కార్యక్రమం



**శాంతిపురం మండలం మే 8 మనం న్యూస్ :** మే నెల 1 వ తేదీ నుండి జూన్ నెల 9 వ తేదీ వరకు జరిగే కిశోరి వికాశం వేసవి సెలవులు లో శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు శాంతిపురం మండలం అన్ని సచివాలయాల పరిధిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 11 నుండి 18 సంవత్సరం లోపు కిశోర బాలికల సఖి గ్రూప్ కు ఉదయం సమావేశం మరియు కిశోర బాలుర యువ గ్రూప్ కు మధ్యాహ్నం సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనిమియా పై అవగాహన, జీవన నైపుణ్యాల పెంపుదల, బాల్య వివాహాలు చేసుకొంటే జరిగే అనర్థాలు మరియు పోక్సో చట్టం గురించి ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుజాత మరియు ఆరోగ్య సిబ్బంది వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుగుణ ద్రాక్షాయిని సుజాత అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, ఎంఎల్ హెచ్ పి,కిశోరి బాలికలు,బాలురు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.